సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి



నారాయణపేట తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్‌కు వినతిపత్రం అందిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట రూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆదుకోవాలని తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం పురస్కరించుకుని నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన టీచర్లు సాయంత్రం తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. అలాగే పీఆర్టీయూ టీచర్లు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నభోజన సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందించారు. యూపీఎస్‌సీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన సీపీఎస్ రద్దు ధర్నాకు జిల్లా నుంచి టీపీటీఎఫ్, యూటీఎఫ్, డీటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో విశ్వనాథ్, శ్రీనివాస్, ప్రభాకర్, లాలప్ప, వెంకట్రాములు, తిరుపతి, శ్రీనాథ్, అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రఘువీర్, నరేష్, లక్ష్మారెడ్డి, రెడ్డప్ప, దశరథ్, గజలప్ప పాల్గొన్నారు.

మక్తల్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ సువర్ణరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహ, రవీందర్, రామ్మోహన్, రాకేష్, వెంకటేష్, నాగేష్, అయ్యప్పరెడ్డి, కృష్ణయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాగనూర్: సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఆర్‌ఐ శ్రీశైలంకు వినతిపత్రం అందజేశారు. నరేందర్, తిమ్మప్ప, బలరాం, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, నాగేష్, జ్యోతి, మహేష్, సాయిబాబా, రామకృష్ణారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

కోస్గి: సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గుండుమాల్ మండల తపస్ నాయకులు తహసీల్దార్ పాండుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ గుండుమాల్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు రవీందర్‌నాయక్, అనంతయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు అలేఖ్య, నస్రీన్ బేగం, సత్యనారాయణ, విష్ణుచారి, నరేష్, రాఘవేందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కృష్ణా: ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు విధులు నిర్వహించారు. అనంతరం పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మదన్ మోహన్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ నాయకులు నాగరాజు, సిద్దలింగారెడ్డి, శేఖర్, ఆశప్ప, శివరాజ్, తాయప్ప, శరణప్ప, రంగారావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నర్వ: పాత పెన్షన్ పునరుద్ధరణకు పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షన్ విద్రోహదినాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజగణేష్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. వెంటనే ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరం వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మండల నాయకులు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, గోవిందు, ప్రదీప్, హరీష్, మల్లేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని పీఆర్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సురేశ్, సలాం, ఆంజనేయులు, అనిత, లియాఖత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో..



ఊట్కూలో..



నర్వలో..

క్లుప్తంగా

ఓపెన్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

మరికల్: ఓపెన్ పదోతరగతి, ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు అడ్మిషన్లు చేసుకోవాలని మండల కో–ఆర్డినేటర్ చెన్నరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21చివరి నాటికి గడువు ముగిస్తుందని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

4న నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

మరికల్: స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో ఈ నెల 4న జిల్లాస్థాయి సీనియర్ నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అంజాద్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం కోచ్ రామ్మోహన్‌గౌడ్, పీఈటీ స్వప్న, హెచ్ఎంల సమక్షంలో ఉంటుందన్నారు.

నేడు కాశీ విశ్వేశ్వర ఉత్సవాలు

మరికల్: మండలంలోని జిన్నారం, మరికల్ శివారులో శనివారం జరిగే కాశీ విశ్వేశ్వర ఆదిహన్మన్న ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు బాల్‌రెడ్డి, వెంకట్రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

బస్సు కొనసాగించాలని వినతి



నర్వ: నర్వ నుంచి గద్వాల్‌కు వెళ్లే బస్సును వెంటనే పునరుద్ధరించాలని డీఎం లక్ష్మీసుధకు మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణపేట నుంచి నర్వ మీదుగా అమరచింత గద్వాల్‌కు బస్సును ప్రారంభించాలన్నారు. ఈ బస్సును ప్రారంభిస్తే మక్తల్, నారాయణపేట, నర్వ, అమరచింత, ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. బస్సును వెంటనే ప్రారంభించాలని కోరగా డీఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఆయనతోపాటు కల్వాల్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జీవనోపాధికి బీసీబంధు పథకం

ఊట్కూర్: ప్రభుత్వం యువత జీవనోపాధికి బీసీబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని సింగిల్ విండో అధ్యక్షుడు మొట్కూర్ బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బీసీబంధు నిధులతో కుమ్మరి శ్రీకాంత్ ఏర్పాటుచేసిన జిరాక్స్‌సెంటర్ షాప్‌ను ప్రారంభించి మాట్లాడారు.. ప్రభుత్వం అందిస్తున్న బీసీబంధు డబ్బులను వృథాచేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నాయకులు శివప్రసాద్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజ్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ ఆశ్రమంలో శుక్రవారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కంకుమార్చన, అలంకరణ, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి సన్మానించారు. అలాగే సీనినటుడు విలన్ లక్ష్మీనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు



ఊట్కూర్: మండలంలోని భవాని ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి విశిష్టతను తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్ చౌద్రి, చంద్రప్రకాష్, రమీలాబాయి, చందులాల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

అమరచింత: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు నీటిని అందించాలని ఎంపీఓ నరసింహులు అన్నారు. చెట్టు చెట్టుకు నీరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మస్తీపురంలో రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలకు నీటిని అందించారు. ఈమేరకు పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎంపీఓ మాట్లాడుతూ మొక్కల కోసం తవ్విన గుంతలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

రైతు చైతన్య సదస్సును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రైతు చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

నర్వ: ఈ నెల 4న జిల్లా కేంద్రంలోని జీపీశెట్టి పంక్షన్ హాల్‌లో నిర్వహించే రైతుచైతన్య సదస్సును విజయవంతం చేయాలని చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బంగ్లా సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ డా. కృష్ణయ్యతోకలిసి సమావేశంలో మాట్లాడారు.. ఈ సదస్సు ద్వారా ప్రభుత్వానికి రైతులు కోరుతున్న డిమాండ్లను వ్యక్తపరుస్తామన్నారు. రైతులందరికీ క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలని, ప్రతి ఏడాది రైతు బడ్జెట్ ప్రవేశపెట్టాలన్నారు. రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు ధర నిర్ణయించేటట్లు చట్టాలను సవరణ చేయాలన్నారు. సమావేశంలో రైతు చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.కృష్ణయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, వడ్డే మహేందర్, భద్రాది తదితరులు ఉన్నారు.

నేటినుంచి మండల స్థాయి టోర్నమెంట్

ధన్వాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పీడీ నెల్సన్‌కుమార్, పీఈటీలు వెంకటేష్, సాయినాథ్, రవికుమార్, రాంమోహన్ తెలిపారు. మండలంలోని గోటూర్ ఉన్నతపాఠశాలలో నేటి నుంచి క్రీడా పోటీలు ప్రాంభం కాన్నుయి. ఇందులో అండర్ 14 నుంచి 17 వరకు బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడాపోటీలు ఉంటాయని, వారికి భోజనవసతి బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మోలాలి, పారిజాత, సుగుణాకర్, బాల్‌రాజు పాల్గొన్నారు.



క్రీడా మైదానాన్ని సిద్ధం చేస్తున్న పీఈటీలు

ప్రభుత్వ బెదిరింపులకు భయపడం



మాట్లాడుతున్న కొండన్న

నారాయణపేట: ఏఎన్ఎంలకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ సమ్మె కొనసాగిస్తుంటే ప్రభుత్వం నోటీసులిచ్చి భయపెట్టే ప్రయత్నంచేస్తుందని.. ఏఎన్ఎంలు ప్రభుత్వ బెదిరింపులకు భయపడబోరని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏఎన్ఎంలపై నిర్లక్ష్య వైఖరిని వీడి బేషరతుగా 5,200 మందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శోభ, స్వరూప, మంజుల, వెంకటేష్, రమ్య, చంద్రకళ, భారతి, సుజాత, సునీత, అనసూయ, లక్ష్మి, మహేశ్వరి దేవిక, సుమలత, సుధారాణి, శ్రీదేవి, అలవేలు, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్థూపంలో భాగస్వాములవుదాం

నారాయణపేట రూరల్: అమరుల స్థూప నిర్మాణంలో భాగస్వాములవుదామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. మేరీ దేశ్ మేరీ మట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రతి వ్యక్తి తన గ్రామ మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించాలని, దేశ రక్షణలో అమరులైన సైనికుల స్మారకార్థం ఏర్పాటు చేస్తున్న స్థూపంలో మనపల్లె మట్టిని కలుపుదామన్నారు. ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజి పిలుపునిచ్చారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో సత్యాయాదవ్, ప్రమీళ, వెంకటయ్య, రఘు, నందు, రాము, సైదప్ప, దత్తు, భారతమ్మ, సుజాత పాల్గొన్నారు.



ఎక్లాస్‌పూర్‌లో మట్టిని సేకరిస్తున్న శ్రీనివాసులు

తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

అమరచింత: పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు నిరంతరం తాగునీటిని అందించడంలో మున్సిపల్ పాలక వర్గంతో పాటు మున్సిపల్ అధికారులు కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. పట్టణంలోని నాలుగు, ఆరో వార్డులో కొన్ని నెలలుగా తాగునీటి ఎద్దడి ఏర్పడటం, అక్కడి సోర్స్ బోర్లు మరమ్మతుకు గురికావడంతో నీటి సరఫరాలో ఇబ్బందులు కలిగాయన్నారు. ప్రస్తుతం వాటిని మరమ్మతు చేయించి ఆయా వార్డులకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని పది వార్డుల్లో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి ప్రతి నిత్యం తాగునీటిని సరఫరా చేస్తున్నామని, కొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్‌ల మూలంగా నీటి సరఫరా ముందుకు వెళ్లడం లేదని విషయాన్ని సంబంధిత అధికారులకు విన్నవించామన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

అమరచింత: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎస్ఐ జగన్మోహన్ అన్నారు. మండలంలోని చంద్రనాయక్‌తండాలో శుక్రవారం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తండాల్లోని ప్రజలు ప్రతి ఇంటింటా చందాలను పోగు చేసుకొని తమ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిల్పాశంకర్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ షెక్షావలీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం



బస్వరాజ్ (ఫైల్)

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి మాజీ ఎంపీటీసీ, రిటైర్డ్ ఉపాధ్యాయులు బస్వరాజ్ మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అకాల మృతిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సాయిబన్న, మాజీ ఎంపీపీలు సదాశివారెడ్డి, మణెమ్మ, పుష్పలత, అరుణ, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీడీఓ వెంకటయ్య సంతాపం వ్యక్తం చేశారు.

కంటివైద్యశిబిరం విజయవంతం



మక్తల్: పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితకంటి వైద్యశిబిరం విజయవంతమైనట్లు అధ్యక్షుడు అంబాదాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వైద్యసిబ్బంది వందమంది రోగులకు కంటిపరీక్షలు నిర్వహించగా వారిలో 60మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని వాహనంలో ఏనుగొండ కందూర్‌రాంరెడ్డి కంటిఆస్పత్రికి తరలించారు. కంటిపరీక్షలు చేసిన వారికి ఉచితమందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అంబాదాస్, అనుగొండ శ్రీనివాసులు, జైపాల్‌రెడ్డి, పృథ్వీరాజ్, కట్ట వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జల్దిబిందే కార్యక్రమం

మాగనూర్: మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి వారి జల్దిబిందే కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం మూడోశనివారం స్వామివారి విగ్రహాలను పల్లకీలో ఊరేగింపుగా మూడుమల్ సమీపంలోని కృష్ణానదికి తీసుకెళ్లి నదినీటితో దేవుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలుచేసి, తిరిగి ఆలయానికి స్వామివారి విగ్రహాలను తీసుకొస్తారన్నారు. మండలంలోని వివిధప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జల్దిబిందేను విజయవంతం చేయాలని కోరారు.

సీబీఐ విచారణ చేపట్టాలి

ధన్వాడ: జిల్లా కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ సమీపై సీబీఐ విచారణ జరిపించాలని బీజేపీ జిల్లా మీడియా సెల్ కో కన్వీనర్ సుంకు ఉమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం ఇస్తేనే పనులు చేస్తున్నారని, ఈ విషయంపై గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాగా ఆయన తనిఖీచేసి కంప్యూటర్ ఆపరేటర్ సమీని సస్పెండ్ చేశారు. కాని సబ్‌రిజిస్ట్రార్ కలెక్టర్ మాటా పెడచెవిన పెట్టి సమీని విధుల్లోకి తీసుకుని రికార్డ్‌రూంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, లంచం ఇవ్వకుంటే రిజిస్ట్రేషన్ నిలిపివేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆరోపణలు ఉన్నవ్యక్తిపై చర్యలు తీసుకోని సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీకి రూ.21లక్షల ఆదాయం



కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న డీఎం

నారాయణపేట రూరల్: పేట ఆర్టీసీ డిపో ఒకేరోజు దాదాపు రూ.21లక్షల ఆదాయాన్ని గడించినట్లు డీఎం లక్ష్మీసుధ తెలిపారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని డిపోకు చెందిన అన్నిసర్వీసులతో పాటు అదనంగా హైదరాబాద్, మక్తల్, కోస్గి తదితర రూట్‌లలో 37,979 కిలోమీటర్లు ఆపరేట్ చేసి రూ.20.89లక్షలు గడించినట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక డిపోలో గేట్‌మీటింగ్ ఏర్పాటుచేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ అలివేలు, సూపరింటెండెంట్ నరేందర్, ఎంఎఫ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

కోస్గి: 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ.. ఓటునమోదు కోసం శనివారం, ఆదివారం రెండు రోజులపాటు చేపట్టిన ఓటునమోదులో భాగంగా ఫారమ్–6తో నూతన ఓటర్ల నమోదు, ఫారం–7తో ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, ఫారం–8తో తప్పుగా నమోదైన, వివరాల సవరణకోసం, ఫారం–8ఎ ద్వారా నివాసం ఓ చోట, పోలింగ్‌స్టేషన్ మరోచోట ఉంటే మార్పుకోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, ఓటు నమోదును అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటుహక్కుపై కళాజాత..

మరికల్: ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలనే అంశంపై శుక్రవారం అధికారులు కళాజాత ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కళాజాత ప్రదర్శనలో రాబోయే ఎన్నికల్లో ఈవీఎం మిషన్‌లో ఓటు ఏ విధంగా వేయాలో వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిఓటు హక్కుపై అవగాహన కల్పిస్తామని ఆర్ఐ శ్రీశైలం తెలిపారు.

సంఘటితమైతేనే సమగ్ర అభివృద్ధి సాధిస్తాం



సంఘ ప్రతినిధులను సన్మానిస్తున్న నాయకులు

కోస్గి: కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న మేదరి కులస్తులంతా ఒక్కతాటిపైకి వచ్చి సంఘటితమైతేనే విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికరంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించు కోవచ్చునని మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కుల సమాజాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను, భవిష్యత్ కార్యచరణను చర్చించారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రతినిధితోపాటు జిల్లా ప్రతినిధులను స్థానిక నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీను, బుగ్గప్ప, శివకుమార్, శేఖర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన



మద్దూరులో బొడ్రాయిల ఊరేగింపు

మద్దూరు: మద్దూరులో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. మేళతాళాల మధ్య బొడ్రాయిల ఊరేగింపు పట్టణంలో నిడ్జింత చౌరస్తా నుంచి పాతబస్టాండ్ మీదుగా కాచువాగు శివాలయం వరకు కొనసాగాయి. శివాలయం వద్ద ఏర్పాటుచేసినా వేద బ్రాహ్మణులు రాఘవేంద్రచారి బృందం ఆధ్వర్యంలో యాగపడపంలో మహాగణపతి పూజ, దేవతల, అష్టదిక్పాలకుల ఆవాహనం, మహామంగళ హారతి, జలాభివాసం నిర్వహించారు. అనంతరం వేదపండితులు విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ వెంకటయ్య, ఉపసర్పంచ్ యాదవరెడ్డి దంపతులు, రాంరెడ్డి, శివారాజ్, రాఘయ్య, నర్సింహులు, వీరేష్‌గౌడ్, శ్రీశైలం, కృష్ణయ్య, అంజయ్య, బుగ్గప్ప పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



ధర్నాలో మాట్లాడుతున్న జనార్దన్ రెడ్డి

నారాయణపేట రూరల్: విద్యాభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వివేకానంద మున్సిపల్ పార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన ధర్నాకు బీజేపీ, బీఎస్పీ తోపాటు పీఆర్టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు.. కోర్టు తీర్పుకు అనుగుణంగా కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ మినీమం టైం స్కేల్‌ను అమలు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు 180రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సాయిబన్న, రఘువీర్‌యాదవ్, గణపశ్రీనివాస్, బీఎస్పీ నాయకులు లక్ష్మీనారాయణ, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రఘువీర్, నరేష్, తపస్ అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, కోశాధికారి కిశోర్, నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, రాఘవేంద్ర నాయుడు, పావని, ఎల్లగౌడ్, నారాయణ, ఆరీఫ్, రాజు, రవిప్రకాష్, పవిత్ర, కరీష్మ, శ్రీనివాస్, ఉసేనప్ప పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్

ఊట్కూర్: మండలంలోని చిన్నపోర్లలో శుక్రవారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఆరో వార్డులో రూ. 8లక్షలు, మూడో వార్డులో రూ. 2లక్షల పంచాయతీ నిధులతో సీసీరోడ్లకు భూమిపూజ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాసొట్టి, వార్డు మెంబర్స్ బాపురం నర్సింహ, మహేశ్వరమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, సలీం, హన్మంతు, రామకృష్ణ, గోపాల్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన లోకాయపల్లి



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

నారాయణపేట రూరల్: శ్రావణమాసం మూడో శుక్రవారం పురస్కరించుకుని లోకాయపల్లి లక్ష్మమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం, అర్చన, అలంకరణ, హారతి తదితర పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అదేవిధంగా మహిళ భక్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన, అమ్మవారికి ఒడినింపు చేపట్టారు. గుండుమాల్ లక్ష్మారెడ్డి ఆలయ అభివృద్ధికి రూ.50వేలు ఆర్థికసాయం చేశారు. చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కో–షాధికారి లప్పఅశోక్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, చంద్రశేఖర్‌గౌడ్, పిల్లి నర్సింహులు పాల్గొన్నారు.

సీ గ్రేడ్ విద్యార్థులపై శ్రద్ధ వహించాలి



విద్యార్థితో రాయిస్తున్న డీఆర్‌పీ శ్రీకాంత్

ఊట్కూర్: పాఠశాలల్లో సీ గ్రేడ్ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఆర్‌పీ శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం మండలంలోని జీపీఎస్, సీపీఎస్ పాఠశాల, మొగ్దుంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను డీఆర్‌పీలు తనిఖీ చేశారు. ఉపాధ్యాయుడి బోధన అభ్యాసన కార్యక్రమంలో తరగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సీ గ్రేడ్ విద్యార్థులకు టీఎల్ఎంను తప్పనిసరిగా వినియోగించి బోధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సునంద, చంద్రకళ, భాస్కర్, డీఆర్‌పీ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు భ్రమరాంబ, శశిరేఖ, అనిత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.